AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: sp.tg@sssoindia.org

Cir.No.27/2023/SP/TS Date: 24-07-2023

# భగవాన్ బాబావారి 98వ జన్మదినమును పురస్కరించుకొని

## 98 రోజుల దీక్షా సాధనలు

## (05-08-2023 నుండి 10-11-2023 వరకు)

ఆత్మీయ జిల్లా / కార్యనిర్వాహక అధ్యక్షులకు,

ప్రేమపూర్వక సాయిరాం!

ప్రతి సంవత్సరం స్వామివారి జన్మ దినోత్సవానికి ముందు నిత్య భజనలు, నిత్య నగరసంకీర్తనలతో కూడిన సాధన ఒక దీక్షగా అన్ని సమితి, భజన మండలులలో నిర్వహించుకోవడం అందరికీ తెలిసినదే. అదేవిధముగా ఈ సంవత్సరము ఆగస్ట్ 5 వ తేదీ నుండి నవంబర్ 10 వ తేదీ వరకు నిర్వహించదలచిన 98 రోజుల నిత్య దీక్షా సాధన అంశములు:

1. 21 సార్లు ఓంకారం
2. సుప్రభాతం
3. నగర సంకీర్తన
4. జ్యోతి ధ్యానం
5. లిఖిత నామ జపం (నాలుగు సంవత్సరముల నిత్య సాధన)
6. సాయంకాలం నిత్య భజనలు
7. స్వామివారు అందించిన నవసూత్రములను నిత్యము ఆచరణలో పెట్టుట.
8. ప్రతి రోజూ గాయత్రీ మంత్రము, సాయి గాయత్రీ మంత్రము కనీసం 27 సార్లు పఠించుట

9. ప్రతిరోజు రాత్రి నిదురించే ముందు అంతఃపరిశీలన చేసుకొని, గతం కంటే ఉన్నత ఆధ్యాత్మిక విలువలతో ఆచరణాత్మక జీవితం గడుపునట్లు అనుగ్రహించమని స్వామివారిని ప్రార్థించుట.

అన్ని సమితి మరియు భజన మండలులలోని భక్తులు, సాధకులు ఈ నిత్యసాధన నిర్వహించేలా జిల్లా / కార్యనిర్వాహక అధ్యక్షులు, జిల్లా ఆధ్యాత్మిక సమన్వయకర్తలు ప్రోత్సహించాలని మనవి.

**గమనిక :**

1. రాష్ట్రవ్యాప్తంగా అందరూ ఒకేసారి అనగా, ఆగస్ట్ 5వ తేదీ శనివారం ఉదయం 5 గంటలకు 21సార్లు ఓంకారం, సుప్రభాతం, నగరసంకీర్తనతో కార్యక్రమాన్ని ప్రారంభిద్దాం. 2023 నవంబర్ 10వ తేదీ శుక్రవారము నాడు సాయంకాలము భజనతో ముగిద్దాం.
2. భజన అనంతరం విభూతి ప్రసాదమే మేలు.

ప్రేమతో,

సదా సాయి సేవలో,

పి.వెంకట్రావ్